**కథ**

**ఓరగా వేసి వున్న వీధి తలుపు తీసుకొని లోపలికి వచ్చాడు భాస్కర్. అతని కళ్ళు అర్ధాంగి కోసం వెతికాయి. టీవీ చూస్తూనో పుస్తక పఠనంలోనో, కుట్లు అల్లికలతోనో, కొత్తరకాల వంటల ప్రయోగాలతో ఇల్లు ఘుమ ఘుమలాడిస్తూనో హడావిడి పడిపోయే శ్రీమతి 'ఊహూ! ఈవేళ కూడా నిస్తేజంగానే వుందన్నమాట' బెడ్‌రూం వైపు నడిచాడు. నిస్సత్తువుగా మంచం మీద ఒరిగి నిద్రాదేవి కటాక్షం కోసం విఫల యత్నం చేస్తోంది.**

గలగలా పారే సెలయేరులా, తనే ఓ చైతన్య స్రవంతిలా రూపుకట్టిన ఉత్సాహంలా దూసుకుపోయే తన సరస్వతేనా ఇప్పుడిలా! ఇంతోటి ఏం జరిగిందని? చప్పున ఆమె దగ్గరికెళ్ళి బుగ్గన చిటికేశాడు. ఉలిక్కిపడింది.

''అరే! ఎంతసేపైందండీ మీరు వచ్చి? టీ కలిపి ఫ్లాస్కులో ఉంచాను తీస్కొస్తాను'' లేచిపోయింది.

# సరస్వతీ నమస్తుభ్యం

''క్షణంలో నేనే తెస్తాగానీ! నువ్వేమిటిలా? అమూల్యమైన నిధేదో పోగొట్టుకున్నట్టు?''

''కాదండీ! లక్ష్మి ఇంత మొండికేస్తుందనుకోలేదు''

''సరూ..ఇంక ఆ విషయం వదిలేస్తావా! నేనప్పుడే చెప్పాను. మంచికి పోతే చెడు ఎదురౌతుందని. నువ్వే చెవిని పెట్టావుకాదు. అయిందేదో అయ్యిందిలే! ఇంక నీ మనసులోంచి దాని తలపులు తుడిచేయ్. స్వీట్ హోంలాంటి మన సంసారంలో అదెవరోయ్'' అంటూ భార్యకు టీ అందించాడు.

కొత్తగా కొనుక్కున్న మువ్వల పట్టీలు గలగలలాడించుకుంటూ రివ్వున దూసుకొచ్చింది జ్యోతి. చేతుల్లో ఉన్న బుజ్జిగాడు ఆ మువ్వల రవళితో వాడి నవ్వులు శృతి కలుపుతున్నాడు.

''చూశారా..ఆంటీ..బుజ్జిగాడ్ని నేను చిటికెలో చేరిక చేసేసుకున్నాను'' అంది కళ్ళు తిప్పుతూ.

''అవును మరి మా జ్యోతి బంగారు తల్లి''

ఆ పాప చేతుల్లోంచి తన బాబుని అందుకుంటూ మెచ్చుకోలుగా అన్నాడు.

''వస్తా అంకుల్! టీవీలో నాకిష్టమైన సీరియల్ మొదలయ్యే టైమైంది. బై ఆంటీ'' చేసి వచ్చినంత హడావుడిగానూ పరిగెత్తింది.

''ఏవిటోనండీ. లక్ష్మి నా నెత్తిన జెల్ల కొట్టిపోయింది. ఎన్ని అవస్థలు. ఇంట్లో కూర్చోపెట్టి బొమ్మలతో ఆడించవే అంటే వినిపించుకునేది కాదు. పొద్దస్తమానం ఎత్తుకు తిప్పేది. బాగా ఎత్తు మరిగాడు. మధ్యాహ్నమంతా గుక్కపట్టి ఒక్కటే ఏడుపు. జ్యోతి తీసికెళ్ళి ఆడించబట్టి సరిపోయింది. లక్ష్మిని మనం చేరదీసి చదువు సంస్కారం నేర్పిస్తే దాని భవిష్యత్తూ బాగుపడుతుంది. అది నాకు కాస్త ఆసరా అవుతుంది అనుకున్నాను మోసపోయానండి..నా అంచనా తల్లక్రిందులైంది.''

★ ★ ★

సరస్వతికి కమలమ్మ బాగా పరిచయం. అయిదో తరగతి దాకా తనతో కలిసి చదివింది. చదువంటే దానికి వల్లమాలిన ఇష్టం. ఇంటి దగ్గర అమ్మానాన్నల మధ్య కొట్లాటలు, అన్నయ్యల అల్లరిచిల్లరి పనులు, అమ్మ తను పస్తులుండి అన్నయ్యలను తనని కూడా పస్తులుంచటం ఏది ఎలా జరుగుతున్నా తన మనసు మాత్రం చదువు మీదే లగ్నం చేసేది. అప్పట్లోనే కమలమ్మంటే సరస్వతికి జాలి. చదువు మాన్పించేసిన రోజైతే అది ఎంత ఏడ్చిందో.

పాతికేళ్ళు గడిచినా ఇప్పటికీ మరపురాదు సరస్వతికి. సరిగ్గా సంవత్సరం క్రితం ఓ పెళ్ళిలో కమలమ్మని కలిసింది సరస్వతి.

తనకు లేతవయసులోనే పెళ్ళి చేసేసారనీ, తన మొగుడు మావను మించిన అల్లుడని, అప్పట్లో అమ్మకంటే ఇప్పుడు తను మరింతగా హింసించబడుతోందనీ ముగ్గురు పిల్లల్ని కని పారేశాడు. కానీ ఇల్లే పట్టదని తన కథంతా చెప్పుకొచ్చింది.

కమలమ్మకు ఇప్పటికీ చదువుపట్ల ఆసక్తి మాయలేదు. సరస్వతికి కమలమ్మ పట్ల జాలీ తరగలేదు.

ఆ పూటంతా తను కమలమ్మని వదలలేదు. సాయంత్రానికి ఓ నిశ్చయానికి వచ్చిన దానిలా ''పద మనం మీ ఇంటికి వెళదాం'' అంది. కమలమ్మ నమ్మలేనట్టు చూసింది.

''ఏం? నేను మీ ఇంటికి రాననుకుంటున్నావా! ఇందాకట్నుంచీ చూస్తున్నాను. చిన్ననాటి మన స్నేహాన్ని పక్కన పెట్టేశావ్''

''నేనేం చేశానమ్మగారూ..''

''అదే...అదే చేస్తున్నావ్. ఆ అమ్మగారు మానేసి సరూ అనవే..''

''ఎంత మాటమ్మా! మీరు గొప్పవాళ్ళు అలా ఎలా పిలవను. మీరెంతగా అభిమానించినా నేను పనిపాటలు చేసుకునేదానినేగా! మీ అంత ఎత్తుకు మేం ఎదగ్గలమా!'' కమలమ్మ మాటల్లోనే కమలమ్మ ఇల్లు వచ్చింది.

ఎంతో హైరానా పడిపోతూ సరస్వతికి అతిథి మర్యాదలు చేసింది.

''దండం పెట్టుకోండర్రా కుర్రవెధవల్లారా! దేవతలాంటి అమ్మగారు. ఈ అమ్మదీ నాది చిన్నప్పటి బడి స్నేహం'' అంటుంటే సరస్వతికి నవ్వొచ్చింది.

''ఏవే! ఇప్పుడు మనం స్నేహితులం కాదంటావా?''

''ఇంత పెద్ద మనసుతో మీరభిమానం చూపిస్తూ ఉంటే కాదని ఎలా అనగలను''

తల్లి మాట పూర్తి కాకుండానే లక్ష్మి అందుకుంది.

''అమ్మ మిమ్మల్ని రోజూ తలుస్తుందాంటీ. మీ చిన్నప్పటి ముచ్చట్లు కథలు కథలుగా చెబుతూనే మమ్మల్ని పెంచింది.''

''ఇవాళ నిజంగా మంచిరోజు. నా ప్రియ స్నేహితురాల్ని కలిశాను. నిన్నూ మీ అన్నయ్యలని చూశాను'' లక్ష్మి చేసిన ఉప్మా ఆప్యాయంగా తింటూ అంది సరస్వతి. తరువాత తన అభిప్రాయం కమలమ్మకు చెప్పింది.

''ఏమంటున్నారమ్మా! నా లక్ష్మిని మీ ఇంట్లో ఉంచుకొని చదువు చెప్పిస్తారా! దానికి అంత అదృష్టమా! ఈ ఇంట్లో దీని బతుకు దినదినగండంగా ఉంది. దీనికోసం మా మావతో రోజూ పోట్లాటే''

''ఏవంటాడేంటీ? బంగారు బొమ్మలా ఉంది. పనిమంతురాలని తెలుస్తూనే ఉంది.''

''అదేనమ్మా-వాడి గొడవ రోజుకో పనికిమాలిన కుర్రాడ్ని పట్టుకొస్తాడు. దీన్ని కట్టపెట్టేద్దాం అంటాడు. ఎలా కుదురుతుందమ్మా! పెళ్ళంటే మాటలా. వాళ్ళు వీడికేదో ఆశ చూపిస్తారు. పిల్లని చ్చేద్దాం అంటుంటాడు. ఇది మొత్తుకుంటుంది. 'ఇప్పుడే పెళ్ళొద్దు చదువుకుంటానమ్మా' అని.

మా ఊసులన్నీ తెలిసినట్టు మీరే అంటున్నారు. కొంతకాలం పిల్ల మా కళ్ళముందు లేకుంటే పిచ్చి పిచ్చి వేశాలు మానేస్తాడు. ఆ పుణ్యం చేయం

డమ్మా! నా తల్లికైనా కా: చదువబ్బితే దాని బతు
కైనా బాగు పడుతుంది. ◌దీ నేను ఎప్పటికీ మీకు
రుణపడి ఉంటాం'' సర ్వతి చేతులు కళ్ళకద్దుకో
బోయింది.

''పిచ్చిదానా! ఇందుల్ నా స్వార్థం లేదనా. చక
చకా పిల్ల ఇంట్లో తిరుగ ఉంటే బుజ్జిగాడ్ని సునా
యాసంగా పెంచగలను. వ్వు సాధించలేకపోయా
నంటున్న చదువు నా దగ్గ ంది. స్థితిమంతురాల్నే.
ఎన్నున్నా నా జీవితంలో ా వెలితి లేదూ! ఈ
బంగారు తల్లి నాకు తోడ ా వుంటే నా ఈ అవిటి
తనంతో కాలాన్ని హాం ాగా నెట్టుకు రాగలుగు
తాను.''

''అవేం మాటలమ్మ ారేం చెప్పినా చేస్తుంది.
ఇక నుంచి లక్ష్మి మీ బిడ్డే లక్ష్మి చేతులు సరస్వతి
చేతుల్లో పెట్టి ఆనంద ాష్పలతో అందీ కమ
లమ్మ.

సరస్వతి అలానే చూ ుకుంది. దాన్ని తనతో
తీసుకొచ్చిన మరుక్షణం ుంచి పంచప్రాణాలు ఆ
పిల్లమీదే. లక్ష్మి ఆరవ తర తి చదివింది కనక దాన్ని
హైస్కూల్లో చేర్చటం ఏ ంత కష్టం కాలేదు.

ఆ పిల్ల తీరుని వెంటనే ాస్కర్ పసికట్టాడు.

''తొందరపడ్డావు సరు నేలకిపోయేది నెత్తికెత్తు
కున్నట్టు ఇవన్నీ మనకె దుకు!'' అన్న భర్తను
వారించింది.

''మీదంతా విపరీత ధో ణే. లక్ష్మి ఇంటికొచ్చాక
నాకెంత సంతోషంగా ఉ ో. నాకు పనిలో అది
సహాయపడుతుండబట్టే ా! మీకు వేళకి టిఫిను,
భోజనం మీరేమాత్రం ఇ ష్టపడకుండా అమర్చగ
లుగుతున్నాను. కర్ర ఊ ాతో కాళ్ళీడ్చుకుంటూ
నేను చేయగలిగే పనులెన్ని మీరు సుఖపడేదెంత''

''ఈ లక్ష్మిని నువ్వె చేసుకు రాకముందు
కూడా నా సుఖానికేం తక ్వలేదు. అయినా నీకు
వంటింట్లో సహాయపడ ుం, మన బుజ్జిగాడి
పనులు చేయటం నేనెం అవస్థలుగా అనుకోలేదే!
మనసారా నిన్ను నా అర్ధ ాగిగా చేసుకున్న రోజు
నుంచి నీ లోపం నీకు ర్తు రానివ్వకుండా, నా
పూర్తి సహకారం నీకు ండాలి అనుకున్నాను.
అలానే చేస్తున్నాను. మా మాటికీ మారుతున్నా
రన్నమాటేకానీ గిన్నెలుతో ు, ఇల్లు నీటుగా చేయ
టానికి బుజ్జిగాడ్ని ఆడిం టానికి ఓ పని మనిషి
ఉంటూనే ఉందిగా!''

''అబ్బబ్బ..ఇంకాపుతా ! లక్ష్మి వింటే నొచ్చు
కుంటుంది. పని మనుష ాతో మా లక్ష్మిని పోలు
స్తారేంటండీ. అది నా ప్రియ స్నేహితురాలు
కూతురు''

భాస్కర్ మరేం మాట్లా లేదు.

'హు..పిచ్చి సరు...ఎం నిండు మనసుతో ఆద
రిస్తోంది. అదే మోస్తరు ావన లక్ష్మికీ ఉంటే ఆ
పరిస్థితే వేరు. నిద్ర వ ుచం మీంచి లేచింది
మొదలు అదీ..దాని మ స్తాబు, తిండి, స్నేహి




తులు, చదువు. ఇంతే తప్ప సరస్వతికి ఏమాత్రం
సాయపడుతోందని. లక్ష్మిని తోడు తెచ్చుకున్నా
నన్న ఆనందంలో పనులన్నీ తనే చేసేసుకుం
టోంది. గడుసరి గనక బుజ్జిగాడ్ని కాసేపు ఎత్తు
కునో, ఇల్లు సర్దుతూనో సరస్వతి కళ్ళకేదో పని
చేస్తున్నట్టే కనిపిస్తుంది.'

''ఎందుకలా చుట్టూ చుట్టూ తిరుగుతావే పిచ్చి
మొహమా! ఇలా అయితే నీ చదువెలా సాగు
తుంది. కూరగాయలు నే తరిగేస్తాలే. ఈ స్టూలు
మీద కూర్చుని మెల్లగా ఆ నాలుగు గిన్నెలూ నే

## సత్యవాడ సోదరీమణులు

తోమేసుకోగలను. ఆ టిఫినేదో నే చేసేస్తాలే. వంటే
ముంది. కుక్కర్లో ఇట్టే అయిపోదూ!'' ఇలా ప్రతి
పనీ తనే చేసుకోవలసి వస్తోంది. ''పైగా పాపం దీని
పట్టుదలా కూడా అదే'' అంటుంటుంది రోజా.

తను కాదనడు. శ్రద్ధగా చదువుకోవడం మంచిదే.
కానీ..ఆ అవకాశం కల్పించి అభిమానిస్తున్న
వాళ్ళంటే ఎంత గౌరవం మరెంత పూజ్యభావం
ఉండాలి. అవే ఉంటే సరస్వతిని ఇంత శ్రమ పెడు
తుందా! స్కూలు వేళయ్యే వరకూ ఎక్కడి
పనులు అక్కడే ఉంచుతుంది. సరస్వతి చొరబడేస
రికి అదీ తయారవుతుంది. దాన్ని వారించి అన్నీ
సరస్వతే ఎలాగూ చేస్తుంది కదా అని.

ఆలోచించే కొద్దీ కంపరంగా ఉందతనికి. మొన్న

తనేమన్నాడు. ''అంతసేపు అక్కడ ముందు నిలబడితే బుజ్జిగాడికి స్నానం చేయించేసి, ఇల్లూడ్చి గిన్నెలేవో తోమేయొచ్చుకదే!''

ఆ మాటకి కస్సుమంది.

''నేనేం ఊరికే కూర్చోవటం లేదు. నాకు టైమున్నంతలో పనులు చేస్తూనే ఉన్నాగా! బట్టలుతికి, బుజ్జిగాడ్ని ఎత్తుకొని రోజూ నా చేతులు లాగేస్తున్నాయ్. అసలు మా అమ్మ నాకెన్ని పనులు చెప్పేదే కాదు''

విస్తుపోయాడు. ఇది ఇలా ఆలోచిస్తోందా! సరస్వతి ఎంత నిస్వార్థంగా దీన్ని చేరదీసింది. నాలుగు మెతుకులు వంట బట్టేసరికి కళ్ళు నెత్తికెక్కాయి ఈ పిల్లకి.

ఈ చేదు నిజం సరస్వతి తెలుసుకున్న రోజు నిష్కల్మషమైన ఆ మనసు ఎంత ఆవేదనకు గురౌతుందో. భాస్కర్ తల పట్టుకున్నాడు. అతననుకున్న ఆ రోజు రావటానికి ఎంతో కాలం పట్టలేదు. లక్ష్మి స్కూలు నుండి సరాసరి తండ్రిని వెంటబెట్టుకొని వచ్చింది.

ఇతనెందుకు దిగబడ్డట్టు. అసలు తమ ఇంటికి రాకుండా స్కూలుకెళ్ళటమేంటి!

సరస్వతి ఆలోచనలు సాగుతుండగానే చెప్పవలసిన నాలుగూ చెప్పేశాడు.

లక్ష్మి తండ్రి వెనకాల నిలబడి వీళ్ళవైపు నిర్లక్ష్యంగా చూస్తోంది. సరస్వతికి అంతా అయోమయంగా వుంది. అయితే ఈ పిల్ల తండ్రికి ఉత్తరం రాసిందన్నమాట.

తన ఆశయం ఒకటి. ఈ అమ్మాయి అనుకుంటున్నది మరొకటి.

భాస్కర్ చెపుతూనే ఉన్నాడు. తనే కమల పట్ల స్నేహంతో దీని మీద మమకారం పెంచుకుంది.

''ఇన్నాళ్ళూ చదివి పరీక్షలు కూడా రాయనంటుందా నీ కూతురు'' కాస్త గట్టిగా అంది.

''ఏంటమ్మా అది రాసేది? అక్కడికి దాన్ని తీసుకొచ్చింది చదువు చెప్పించటానికా ఇంటెడు చాకిరి చేయించటానికా? పొద్దస్తమానం నీ కొడుకును ఎత్తుకొని మోయడానికే సరిపోయే. నా పెళ్ళాం ఎర్రిబాగుల్ది కనక నమ్మి నీ కూడా పంపింది'' కనకరావ్ ఉరిమి సరస్వతినే చూస్తూ అన్నాడు.

ఆ చూపులు వాడి నిష్ఠూరపు మాటలు తట్టుకోలేని సరస్వతి ''ఏవే లక్ష్మీ నువ్వేం పనులు చేసేశావే! పగలంతా స్కూలేనాయె. సాయంత్రాలు నిన్ను దగ్గర కూర్చోపెట్టుకొని చదువు చెప్పనా లేక ఇంటి పనులు చెయ్యమన్నానా? నిజంగా నిన్నెప్పుడైనా పనిమనిషిలా చూశానే నేను. సొంత బిడ్డలా చూస్తుంటే మీ నాన్నకేం రాశావే, నా మీద మండిపడుతున్నాడు.''

లక్ష్మి నోరు విప్పింది.

''నా బాధ నాన్నకి కాక ఎవరికి రాస్తాను. అమ్మైతే మిమ్మల్నే వెనకేసుకొస్తుంది. నేనిక్కడ ఉండలేను. నాన్నతో వెళ్ళిపోతాను. మీకేం...మీరిక్కడుండి చదువుకోమనే అంటారు. ఎందుకంటే, బుజ్జిగాడు పెద్దవాడయ్యేదాకా నా సాయం మీక్కావాలి. వాడు పరిగెడితే మీరు పట్టుకోలేరు. ఎత్తుకొని అన్నం తినిపించలేరు. ఇలా ప్రతీదానికి నా అవసరం మీకుంది. ఇదంతా నా కోసమే అన్నట్టు మాట్లాడకండి. నన్ను చదివిస్తున్నానన్న మిషతో మీకు దర్జాగా గడిచిపోతుంది.''

క్యాంప్ నుండి అప్పుడే వచ్చిన భాస్కర్ పరిస్థితి గమనించాడు.

''ఏమిటే నోటికొచ్చినట్టు వాగుతున్నావ్! నువ్వు లేకపోతే మా దర్జాలకేం లోటు రాదు. పిట్టకొంచెం కూత ఘనం అన్నట్టు ఏదో నిన్ను చేరదీసి చదువు సంస్కారం ఉన్న వ్యక్తిగా తీర్చిదిద్దాలనుకున్న అమాయకురాలి మీదనా నింద వేస్తున్నావ్. వెళ్ళు...తక్షణం మీ నాన్నతో వెళ్ళిపో..కాలమే నీ తప్పు నీకు తెలియజేస్తుందిలే' ఆవేశంగా అనేసి తనే వాళ్ళని తరిమినంత పని చేశాడు భాస్కర్.

తన అర్ధాంగి మాత్రం ఈ షాకు నుంచి తేరుకోలేకపోతోంది. తనకి నచ్చచెప్పటం అతడికి సాధ్యం కావటం లేదు. బుజ్జిగాడ్ని భుజాన వేసుకొని జోకొట్టి నిద్ర పుచ్చుతున్నాడు భాస్కర్.

''స్వచ్ఛమైన నా అభిమానానికి కళంకాన్ని అంటగట్టింది కదండీ! నన్నూ నా అవిటితనాన్ని ఎంత అవమానించిందో చూశారా! తలచుకుంటున్న కొద్దీ దుఃఖం వచ్చేస్తోందండీ'' కన్నీటి ఊటతో వంటింటి వైపు కదులుతూ బేలగా మరోసారి అంది సరస్వతి. ఈసారి భాస్కర్ భార్యని తీక్షణంగా చూశాడు.

''ఇదిగో సరస్వతి. మళ్ళీ ఆ లక్ష్మి ఊసెత్తినా, దాన్ని గురించిన ఆలోచనల్లో నీ మనసు పాడుచేసుకున్నా నా మీద ఒట్టే'' విసురుగా దగ్గరకెళ్ళి భార్య చేయి పట్టుకొని చప్పున తన తలపై వేసుకున్నాడు. సరస్వతి అదిరిపడింది.

''అంతమాట ఎందుకండీ'' అంటూ భయంగా తన చేయి తీసేసుకుంది.

''కాకపోతే ఏమిటి సరూ...ఇప్పుడు నష్టపోయేది నువ్వు కాదు. బంగారం లాంటి భవిష్యత్తును కాలదన్నుకున్నది ఆ పిల్లే. అదృష్టం అందలం ఎక్కిస్తే బుద్ధి

## అవంటేనే ఇష్టం

సినిమాల్లో పెద్ద క్యారెక్టర్ల కోసం ఎదురుతెన్నులు చూసేకంటే వచ్చిన చిన్న అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవడం ఉత్తమమని ఇప్పుడు చాలా మంది తారలు భావిస్తున్నారు. యుక్తాముఖి కూడా ఇలాగే ఆలోచిస్తోంది. 'పెద్ద క్యారెక్టర్ల కోసం నేనెప్పుడూ చూడడంలేదు. చిన్న పాత్రల ద్వారా కూడా మన టాలెంట్‌ని నిరూపించుకోవచ్చు. చాలామంది టాప్ హీరోయిన్లు ఇప్పుడు ఈస్థితికి రావడానికి ముందు ఇలాంటి చిన్న క్యారెక్టర్లు చేసినవారే. వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతాను. పెద్ద పాత్రలు వేయడం టెన్షన్‌తో కూడుకున్నది. అనుకున్నట్టుగా వస్తుందో రాదోనని తెగ ఆలోచించాలి. చిన్న పాత్రలకి అవేం అక్కర్లేదు. అవంటే నాకందుకే ఇష్టం' అని చెబుతోంది యుక్తాముఖి.



బురదలోకి లాగుతుంద ) సామెత ఇలాంటి వాళ్ళకే వర్తిస్తుంది. ఆ లక్షి ు చంచలమైన మనసు కనకనే చదువు మీద నిలః ేదు. దానికి మనమేం చేస్తాం'' భర్త మాటలు ( మెకు ఊరట కలిగించాయి.

★ ★ ★

మళ్ళీ ఆ ఇంటి తలుపు ట్టాలంటే లక్ష్మి చేయి కంపించింది. కాని తన (బ( ుకులో ముసురుకున్న పెనుచీకటి తొలగిపోవాలన తన జీవితానికి సరైన దారి ఏర్పడాలన్నా ఈ ఆ యంలో అడుగుపెట్టి దేవతలాంటి ఆ తల్లిని క్ష( గార్పణ వేడవలసిందే. ఆ నిశ్చయంతోనే తిరిగి క్కడికొచ్చింది. తీరా ఏదో జంకు. ధైర్యం కూ( దీసుకుంది. తలుపుతట్టిన శబ్దానికి వాడెత్తుకున్న చెల్లాయితో సహా పరుగెత్తి వచ్చి తలుపు తోసిన బ జ్జిగాడ్ని చూసింది.

''నువ్ బుజ్జి కదూ! ఈ( పాప నీ చెల్లాయా?'' వాడి చేతుల్లో వున్న పాపన( ుకోబోయింది. అన్నయ్యని మరింత హత్తుకుపె ు ఏడవడం మొదలెట్టింది పాప. ఇదేవిటే ఎవ దగ్గరికైనా ఉరుకురికి వెళ్తావు. ఈ ఆంటీ ఎత్తు కుంటానంటే ఏడుస్తున్నావేం చెల్లాయ్''

''అదంతేలే బాబు. పసి ిల్లలకు దేవుడన్నీ చెప్పేస్తాడు. మీ చెల్లి నా దగ్గరికి ుదులే''

''అదే వస్తుందాంటీ. లబడే మాట్లాడుతున్నారు. ముందు మీరు లో లికి పదండి. మీకెవరు కావాలి. నాన్నైతే క్యాంె ళ్లారు నాల్గురోజుల్లో వస్తారు. అమ్మైతే ఇప్పుడే ు స్తుంది గుడికెళ్ళింది.''

''నేనెవరని చెప్పను బాబ రావటం అయితే మీ అమ్మ కోసమే వచ్చాను'' ( మాటన్నది పసివాడితోనే అయినా లక్ష్మి కంఠం తడబడింది.

''అయితే కూర్చోండి ' సోఫా చూపించి వంటింట్లోకి తుర్రుమన్నా ు.

లక్ష్మి నిలబడే ఉంది.

చెల్లాయిని కూర్చోబె ్టి రకరకాల ఆట బొమ్మలు దాని ముందు( వాడు. అది ఆటలో పడగానే వాడు స్టౌ వెి ంచాడు. టీ కలిపి ఫ్లాస్కులో పోసి చెల్లాయి: పాలు కలిపి సీసాలో పోశాడు. కాసిన్ని బియ్యం( కుక్కర్లో పోసి వంట కూడా మొదలుపెట్టేశాడు

చూస్తూ ఇక లక్ష్మి ఆగలే: పోయింది. ''ఏం చేస్తున్నావ్ బుజ్జీ నువ్వు?'' ంటింట్లోకి తనూ వెళ్ళింది.

''మీరు హాల్లోనే కూర్చో డాంటీ ఈ పన్లన్నీ నాకలవాటే''

వాడి చురుకుతనానికీ, ( ముద్దు మాటలకి ముచ్చటేసింది లక్ష్మికి.

''అవున్లే..కానీ నేనొచ్చేశ ుగా ఇవన్నీ నువ్వెలాగు చేశావ్. పో( కూర నే వండుతాను. ఫ్రిజ్‌లో ఏం కూరగాయలున్నాయ్'' తెరవబోయిం ు.

''ఆహా! వద్దు..వద్దు..అమ్మ వచ్చేస్తుందిగా! నేను ...య్యలేని పనులన్నీ కాస్త ఆలస్యమైనా చేస్కుం ...ుంది. మన పనులు మనమే చేసుకోవాలంటుంది ...మ్మ. ఎవరికైనా ఏ చిన్న పని చెప్పినా ఎంత ...ాపమో. పాపం. మా అమ్మకు కాళ్ళు లేవు. ...యినా కష్టపడి అన్ని పనులూ అమ్మే చేస్తుంది. ...ందుకే నేనూ నేర్చుకున్నా. అమ్మకి సాయం చేసాకే ...దూకుంటా. కానీ నేను స్కూలు ఫస్ట్ తెలుసా'' ...ర్వంగా కళ్ళుతిప్పుతూ అన్నాడు.

వాడైతే గమనించలేదుగానీ పశ్చాత్తాపంతో కుమిలి ...తున్న లక్ష్మి కళ్ళలో నీళ్ళు నిండాయి. ఈ పసివా ...పాటి వివేకం తనకి లేకపోయింది.



తమ స్థితికి జాలిపడి అభిమానంతో ఆదరించి అక్షరభిక్ష పెట్టి తనకో గమ్యం చూపించాలనుకు... ఆ గొప్ప మనసుని అర్థం చేసుకోలేకపోయింది. ఆ తల్లిలో అవిటితనాన్నే చూసింది తప్ప విశాల హృదయాన్ని మంచితనాన్ని గుర్తించలేకపోయింది. ఆ తల్లి చల్లని నీడలో పెరిగివుంటే తనకీ గతి పట్టేదా?

సరస్వతి తననేదో కష్టపెట్టేస్తోందని పంతానికి పోయి మూర్ఖుడైన తండ్రిని రప్పించి ఆవిడని నానా మాటలు అనిపించి మరీ వెళ్ళిపోయింది. ఏం ఒరిగింది. తండ్రి మరింత అలుసుగా చూశాడు. కూతురు తన మాటకే తలవంచిందన్న అహంతో అమ్మ ఎంత పోరినా వినకుండా నిండా 16 ఏళ్ళు లేని తనని ఒక టాక్సీ డ్రైవర్‌కిచ్చి పెళ్ళి చేసేశాడు. తనదీ అని ఓ ఇల్లు, భర్త సంసారం జయించానను

## కొత్త ఇమేజ్

'ఐ లవ్యూ రస్నా' గర్ల్ అంకిత ఇప్పుడు టాప్ హీరోల నటిస్తూ కొత్త ఇమేజ్‌ని సొంతం చేసుకుంది. 'ప్రేమలో పావనీ కళ్యాణ్', 'లాహిరి లాహిరి లాహిరి', 'సింహాద్రి'లో ఛాన్స్ కొట్టేసిన అంకితకి టైం బాగున్నట్టుంది. ఇప్పుడామె యూత్‌స్టార్ ఉదయ్‌కిరణ్‌తో కలిసి నటిస్తోంది. ఈ సినిమాలో ఆమె పక్కా గ్రామీణ యువతిగా నటిస్తూ గ్లామర్ పరంగా మరిన్ని మార్కులు కొట్టేయడానికి సంసిద్ధం అవుతోంది. ఇద్దరు హీరోయిన్‌లుండే ఈ చిత్రంలో మరో హీరోయిన్ ఎంపిక జరగాల్సి ఉంది.

కుంది.

పరాయింట చాకిరి చేసి వాళ్ళు పెట్టే తిండి తినే అవస్థలు తప్పాయనుకుంది. తన కాపురం తన ఇష్టారాజ్యం. పొంగిపోయింది. ఓ నాలుగు నెల్లు గడిచేసరికి తనెంత పొరపాటు చేసిందో అర్థం కాసాగింది. తన మొగుడికి అన్ని వ్యసనాలు ఉన్నాయ్. ఎప్పుడోగాని ఇంటికి రాడు వచ్చాడో నరకం చూపించేస్తాడు. పీకల దాకా తాగొస్తాడు. చేతిలో సిగరెట్టు ఒకటి ఆరేసరికి మరొకటి వెలుగుతూ ఉండవలసిందే. తన కోరికలు తీర్చుకోవటానికి పశువైపోతాడు. ఆ మొరటుతనం, ఈ పొగ, మందువాసన తను ఉక్కిరిబిక్కిరి అయిపోయేది. ''ఏవిటీ పాడలవాట్లు.. మిమ్మల్ని చేసుకున్నప్పుడు నేనెంత ఆశపడ్డానో. బాగా సంపాదిస్తున్నారు. నన్నెంతో అపురూపంగా చూసుకుంటారని'' తనంటే ఆ చెంపా ఈ చెంపా వాయించాడు. ''నోర్ముయ్యవే..సంపాదిస్తున్నాను కనకనే నీ మొహాన డబ్బు పడేస్తున్నాను. కూర్చుని తింటు

న్నది కాక నాకు నీతులు చె ప్తావే. ఆ జ్ఞానం నీకు ముందే ఉం లి. మీ నాన్నకి నా సంగతులన్నీ తెలుసు. నేనిచ్చే డబ్బుకి లోబడ్డాడు. సొగసు సోకు చూసి నువ్వే నాకు కావ న్నాను. కట్టబెట్టాడు'' ఆ తప్పు తం(డిది కాదు, తనదే అనుకుంది. ఆ వితానికే అలవాటు పడింది. ఓ యుదేళ్ళ తర్వాత నెల తప్పితే ఈ ఆనం దం చాల నుకుంది. భర్త నిజ స రూపం అప్పుడు బయటపడింది. 'నువ్వు బిడ్డను కంటానికి నేనొప్పుకు టానను కున్నావా! ముందు కడుపు తీయిం చుకో. నీకు చెప్పలేదా మీ నాన్న నీకో సవితి, ముగ్గురు పిల్లలు ఉన్నారని'' మాట వింటూనే తనకి పిచ్చెక్కినంత పనైం ది. ఎప్పుడూ మీ మాటకు ఎదురు చెప్పలేదు. నీ బిడ్డను మా(తం కనితీరతానంది. ''నే చెప్పినట్టు పడుండకపోతే నా ఇంట్లోంచి పో'' అంటూ జు ట్టు పట్టుకుని బయ టకీడ్చాడు. అమ్మతో మొరపె ట్టుకుంటే ''అనుభ వించవే. నా మాట వినుంటే మువు-సంధ్య అబ్బి నీ కాళ్ళమీద నువ్ నిలబడే వి కాదా! దేవత లాంటి అమ్మవారి సేవ చేసుకుని బాగుపడవే అంటే అదేదో కాని పని అన్నట్టు నా స్నేహితురాలిని అవమానించి వచ్చేశావ్. మీ అన్నయ్యలు పెళ్ళు చేసుకున్నారు.




అప్పటిలా నిన్ను చూడాలంటే ఎలా కుదురుతుంది. ఎవరి సంసారాలు వాళ్ళవి. నీ బరువు వాళ్ళ మీదే పడేసి నాకున్న ఆసరా పోగొట్టుకోలేనే. నువ్ చేసిన పాపిష్టి పనికి నీ మొగుడి దగ్గరే అఘోరించు'' తన స్నేహితురాలిని తిరస్కరించినందుకు ఇన్నేళ్ళుగా పేరుకుపోయిన కోపం, దుఃఖం కలగలుపుగా వస్తుండగా గద్గదిక స్వరంతో కూతుర్ని చీవాట్లు వేసింది కమలమ్మ.

తనకి దిక్కుతోచలేదు. కుమిలి కుమిలి ఏడ్చింది. తనిప్పుడేం చేయాలి. ఎలా (బతకాలి. అమ్మన్నట్టు సరస్వతమ్మ నిజంగా దేవతే. తనని తప్పక ఆదరించే పెద్దమనసు తనకుంది. అలా అనుకునే ఇక్కడకొచ్చేసింది. గతం నెమరేసుకుంటూ కూర్చున్న లక్ష్మి ఉలిక్కిపడింది. ఒకప్పుడు భరించలేని మోతగా చిరాకు కలిగించిన ఊతక(రచప్పుడు, ఇప్పుడు చెవుల్లో అమృతం చిలకరించింది. తన జీవితంలో ఏమా(తం తీయదనాన్ని పండించినా ఈ చల్లని తల్లే. సరస్వతి వచ్చింది. లక్ష్మిని చూసింది. ఆమె చెప్పిన దయనీయమైన కథ వింది. అయితే చలించిపోలేదు. కన్నీరై కరిగిపోనూ లేదు. తన ఆశలన్నీ ఆమె మౌనంలో ఆవిరైపోతుండగా లక్ష్మి అంది.

''నా తప్పు క్షమించదగ్గది కాదులెండి! వెడతాను''

''నిన్ను వెళ్ళమనడం లేదు. మాలాంటివాళ్ళ గురించి నేను ఆలోచిస్తున్నాను. తప్పొప్పుల మాట ఎలా ఉన్నా మా వికలాంగులంటే అందరికీ చిన్న చూపే. మీతో సహజీవనం చేయాలని మేమెంతగా అనుకున్నా మీ ఆలంబన లేందే మా మనుగడ సాగదనుకుంటారు. ఒకరికొకరం తోడుగా మీ (పగతికి, మీకు సుఖమైన జీవనం అందించడానికి మేం చేసే కృషిలో మా స్వార్థాన్నే వెతుకుతారు. నువ్వూ అంతే చేశావు. అది మా దురదృష్టం కానీ, నీ తప్పెలా అవుతుంది? మీ సకలాంగులలో ఈ మోస్తరు వికలాంగత్వం చూస్తూనే ఉంటాం. నువ్వు ఇక్కడే ఉంటావు. నా శక్తివంచన లేకుండా నీ భవిష్యత్తు బాగుపడడం కోసం పాటు పడతాను. నువ్వు (పశాంతంగా బిడ్డని కని హాయిగా జీవించేట్టు బాధ్యత మనస్ఫూర్తిగా నాపైన వేసుకుంటున్నాను. నువ్వు నా (పియస్నేహితురాలి కూతురివి. ఎప్పటికీ నీ స్థానం నా హృదయంలో ఉంది'' అంటున్న సరస్వతి పాదాలపై పడింది లక్ష్మి - సరస్వతీ నమస్తుభ్యం అన్నట్లు!

## తరగని ఆదరణ

'పింజార్' చిత్రం తర్వాత ఊర్మిళ చాలా వలాకీగా కన్పిస్తోంది. మొన్నటికి మొన్న న్యూయార్క్‌లోని క్వీన్స్‌లో జరిగిన ఓ కార్య(కమంలో ఆమె పాల్గొంది. దీపావళి పర్వదినం సందర్భంగా అక్కడి భారతీయులు ఏర్పాటుచేసిన ఈ కార్య(కమంలో ఊర్మిళ ఎంతో ఆనందంతో పాల్గొంది. భారతీయ నృత్యబృందాలతో కలిసి ఆడి పాడింది. ఆమె ఉత్సాహం చూసిన భారతీయ అభిమానులు ఆమె అభినయానికి అచ్చెరువొం దారు. అలాగే హైదరాబాద్‌లో జరిగిన (పథమ ఆ(ఫో-ఏసి యన్ (కీడల (పారంభ వేడుకల్లో కూడా ఎంతో ఉత్సాహంగా పాల్గొంది. ఆమె తన సహచర నటులు మహిమా చౌదరి, స్నిమ్రాన్‌లతో కలిసి నృత్యం చేసింది కూడా.

